



# జోర్దార్

JORDAR TELUGU DAILY PAPER

జాతీయ, సామాజిక, సాంస్కృతిక, తెలుగు దినపత్రిక





సంపుటి :03 సంచిక:349 పేజీలు :04 ధర :03/- గురువారం 12 డిశంబర్ 2024 www.epaperjordartelugudaily.com Teltel01974

## జోర్దార్ వార్త కథనానికి స్పందించిన పెద్దపెల్లి జిల్లా విద్యాశాఖ

**కరీంనగర్ జోర్దార్ నిఘా విభాగం**

"పెద్దపల్లిలో బడిపంతుల్ల సైడ్ దందాలు" పేరిట జోర్దార్ వార్తాపత్రికలో తేదీ10 డిసెంబర్ రోజున ప్రచురించిన వార్త కథనానికి జిల్లా విద్యాశాఖ స్పందించింది. డీఈవో మాధవి జోర్దార్ వార్తా కథనంలో పేర్కొన్న మేరకు అక్రమాలకు పాల్పడ్డ ఉపాధ్యాయులపై సీసీఏ నిబంధన ప్రకారం చర్యలు చేపట్టాలని ఎంఈఓ లకు ఆదేశాలు జారీ చేశారు.



జోర్దార్
అవినీతి అంతం - మా పంతం తెలుగు దినపత్రిక

పెద్దపల్లిలో బడిపంతుల్ల సైడ్ దందాలు

జిల్లా కలెక్టర్ విచారణకు ప్రజా సంఘాల డిమాండ్

(కరీంనగర్ జోర్దార్ నిఘా బృందం)

ప్రభుత్వం కోట్ల రూపాయలు ఖర్చు పెడుతున్నా, జిల్లా కలెక్టర్ ఎంతో నిబద్ధత పనిచేస్తున్నా పెద్దపెల్లి జిల్లాలో బడిపంతులు కొందరు అక్రమాలకు పాల్పడుతున్నారు. అదనపు ఆదాయం కోసం విద్యార్థులకు అన్యాయం చేస్తున్నారు. సైడ్ దందాలతో అక్రమంగా డబ్బులు సంపాదిస్తున్నారు. పిల్లలకు చదువు చెప్పకుండా బడులు మూతపడడానికి కారణం అవుతున్నారు. రాష్ట్రంలోనే పెద్దపల్లి జిల్లాలోని బడి పంతుల సైడ్ దందాలపై చర్చ సాగుతుంది. ఐతకలేక బడి పంతులు అనేది ఒకనాటి మాట.... బడి పంతులు అయితే రెండు చేతులా సంపాదించ వచ్చు అనేది నేడు పెద్దపల్లి జిల్లాలోని కొందరు పంతుల్ల బాట.....తరగతి గదిని పవిత్ర ప్రయోగ శా గా మలచి విద్యార్థులకు విద్యా బుద్ధులు నేర్పిస్తూ రేపటి భావిభారత పౌరులను అందిస్తూ సమాజం లో ఎంతో ఆదర్శంగా ఉండాల్సిన కొందరు ఉపాధ్యాయులు పెద్దపల్లి జిల్లలో అందుకు భిన్నంగా వ్యవహరిస్తున్నారు. ప్రభుత్వం నుండి

STOP! CORRUPTION

జిల్లాలో అనేకమంది ప్రభుత్వ ఉపాధ్యాయులు పేద, బడుగు బలహీన వర్గాల విద్యార్థుల అభ్యున్నతి కోసం విశేషంగా శ్రమిస్తున్నప్పటికీ కొందరు ధనార్జన పరులైన ఉపాధ్యాయుల సైడ్ దందాల కారణంగా విద్యా వ్యవస్థకు చెడ్డ పేరు వస్తోంది. కొందరు ఉపాధ్యాయులు అక్రమ సంపాదన ధ్యేయంగా పాఠశాల విధులకు తూట్లుపొడుస్తూ రియల్ ఎస్టేట్ ,వాటర్ ప్లాంట్ లు, గొలుసు కట్టు వ్యాపారాలు లాంటి దందాలకు పాల్పడుతున్న వైనాన్ని ప్రజా, విద్యార్థి సంఘాలు జోర్దార్ వార్తా పత్రికకు తెలియజేసిన కారణంగా ప్రజా ప్రయోజనం దృష్ట్యా జోర్దార్ దినపత్రిక ఈ వార్తను ప్రచురించింది. రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా కలెక్టర్ విద్యా వ్యవస్థను బలోపేతం చేయడానికి ఎంతో కృషి చేస్తున్నా సైడ్ దందాలకు పాల్పడుతున్న కొందరు టీచర్ల కారణంగా మొత్తం జిల్లా విద్యా వ్యవస్థ అభాసు పాలవుతోంది. ఇప్పటికైనా సైడ్ దందాలను మానుకొని ఉపాధ్యాయులు బాధ్యతాయుత విధి నిర్వహణతో విద్యా వ్యవస్థను బలోపేతం చేయాలని మరియు అధికారులు సైతం చర్యలు చేపట్టి విద్యా వ్యవస్థను గాడిలో పెట్టాలని జోర్దార్ యాజమాన్యం కోరుతున్నది.

## కేంద్రప్రభుత్వ పథకాలు ప్రతి ఇంటికి చేరాలి

**:బీజేపీ జిల్లా అధ్యక్షులు అంజుకుమార్ రెడ్డి**

**(నిర్మల్ జోర్దార్ ప్రతినిధి)**



కేంద్ర ప్రభుత్వ పథకాలు ప్రతి ఇంటికి చేరాలని బిజెపి జిల్లా అధ్యక్షులు అంజుకుమార్ రెడ్డి తెలిపారు.జిల్లా కేంద్రంలోని బిజెపి పార్టీ కార్యాలయంలో బుధవారం బిజెపి నాయకులతో కలిసి పార్టీ సంస్థల ఎన్నికల కొరకు క్రియాశీల సభ్యత్వాలను పరిశీలించారు.ఈ సందర్భంగా అంజు కుమార్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి కార్యకర్త ఒక సైనికుడిగా పనిచేసి,స్థానిక సంస్థల్లో అన్ని స్థానాల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలన్నారు.తెలంగాణ రాష్ట్రంలో బీజేపీ గెలుపే లక్ష్యంగా అందరూ పనిచేయాలన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు అయ్యన్న గారి భూమయ్య,సామ రాజేశ్వర్ రెడ్డి,కమల్ నయన్,రాచకొండ సాగర్,తదితరులు పాల్గొన్నారు

## "పాల్వంచ ప్రభుత్వ ఆసుపత్రి కి జాతీయ స్థాయి ఎన్ క్యూ ఏ ఎస్ అవార్డు..

**నెలకి వంద ప్రసవాలు..**

**సంక్లిష్టమైన ఆపరేషన్లకు కేరాఫ్ అడ్రస్.**

**భద్రాద్రి జోర్దార్ ప్రతినిధి.**



పాల్వంచ ప్రభుత్వ ఆసుపత్రి లో మెరుగైన వైద్య సేవలు రోగులకు అందించినందుకు గాను, జాతీయస్థాయి ఎన్. క్యూ.ఏ ఎస్. సర్టిఫికేషన్ రావడమే ఉదాహరణ అని,జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ పేర్కొన్నారు. ఆసుపత్రి లో మెరుగైన సేవలకు,కృషిచేసిన డిసిహెచ్ఎస్ డాక్టర్ రవిబాబు, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రాంప్రసాద్ మరియు వైద్య సిబ్బందిని ఆయన అభినందించారు. ఖరీదైన సంక్లిష్టమైన మోకాళ్ళ కీళ్ల మార్పిడి శస్త్ర చికిత్స నిర్వహించటం, రొమ్ము క్యాన్సర్ తో బాధపడుతున్న 60 ఏళ్ల మహిళకు, పాల్వంచ ప్రభుత్వ ఆసుపత్రిలో శస్త్ర చికిత్స నిర్వహించడం పట్ల జిల్లా కలెక్టర్ హర్షం వ్యక్తం చేశారు. ఇందుకు విశేష కృషి చేసిన ప్రసూతి వైద్యురాలు డాక్టర్ సరళ, డాక్టర్ సోమరాజు దొర మరియు డాక్టర్ శైలేష్ కుమార్ లను ప్రత్యేకంగా అభినందించారు. ఇప్పటికే రూ.78 లక్షలు ఎమ్మెల్యే డిఎంఎఫ్టీ ఫండ్ తో ఆసుపత్రికి కావలసిన సామాగ్రిని కొనుగోలు చేయుటకు టెండర్లు పిలవగా, ఆసుపత్రిలో మహిళా శక్తి క్యాంటీన్ , ఓపెన్ జిమ్, త్వరలో ఏర్పాటు కానున్నాయి. ప్రజలకు అన్ని రకాల వైద్య సదుపాయాలు అందించడంలో ఎటువంటి సహాయం కావాలన్నా తానున్నాను అని,జిల్లా కలెక్టర్ భరోసా ఇచ్చారు. ఇదే స్ఫూర్తితో భవిష్యత్తులో కూడా మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ లక్ష్మి, వైద్యులు,స్టాఫ్ నర్సులు, మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## ముగిసిన మండల స్థాయి సీఎం కప్ క్రీడలు

**ముధోల్ జోర్దార్ ప్రతినిధి**







మండల కేంద్రమైన ముధోల్ లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో రెండు రోజుల నుండి జరుగుతున్న మండల స్థాయి సీఎం కప్ క్రీడలు ముగిశాయి. మండలంలోని 10 గ్రామ పంచాయతీల నుండి మొత్తం 300 మంది విద్యార్థులు పాల్గొన్నారు. కబడ్డీ బాలుర తరోడా తండా ప్రథమ స్థానం, విట్టోలి తండా ద్వితీయ స్థానంలో నిలిచింది. అదేవిధంగా కబడ్డీ బాలికల విభాగంలో అష్ట ప్రథమ స్థానం, ముధోల్ ద్వితీయ స్థానం, వాలీబాల్ బాలురు ఎడ్బిడ్ ప్రథమ స్థానం, ముధోల్ రెండవ స్థానం, వాలీబాల్ బాలికలు విటోలి తాండ మొదటి స్థానం, ముధోల్ రెండవ స్థానం, ఖో ఖో బాలురు అష్ట ప్రథమ స్థానం, విటోలి తండా రెండవ స్థానం, ఖో ఖో బాలికలు ఆష్ట ప్రథమ స్థానం, ఎడ్బిడ్ ద్వితీయ స్థానంలో నిలిచారు. పోటీల్లో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకుతహసిల్దార్ శ్రీకాంత్ - ఎంపీడీవో శివకుమార్ బహుమతులను అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థుల్లో క్రీడా స్ఫూర్తిని పెంపొందించేందుకు మండల స్థాయి సీఎం కప్ క్రీడలు దోహదపడతాయని తెలిపారు. క్రీడలతో శారీరక- మానసిక ఆరోగ్యాన్ని పెంపొందించుకోవచ్చు అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యార్థినిలు, తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ వ్యాపారాలు చేస్తే కఠిన చర్యలు తప్పవు

**సూర్యాపేట డిసెంబర్ 12 జోర్దార్ ప్రతినిధి:**

జిల్లాల సందర్శనలో భాగంగా మల్టీజోన్-%××% ఐజి సత్యనారాయణ సూర్యాపేట జిల్లాకు రావడం జరిగింది. ముందుగా కోదాడ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కార్యాలయాన్ని ఇన్స్పెక్షన్ చేయడం జరిగింది. అనంతరం జిల్లా ఇంచార్జీ ఎస్పీ శరత్ చంద్ర పవార్, అదనపు ఎస్పీ నాగేశ్వరరావు, డి.ఎస్.పి లు రవి, శ్రీధర్ రెడ్డి లతో కలిసి సూర్యాపేట జిల్లా పోలీస్ కార్యాలయం నందు సూర్యాపేట సబ్ డివిజనల్ పోలీస్ సిబ్బందితో సమావేశం నిర్వహించడం జరిగినది. పిడిఎస్ బియ్యం, ఇసుక, గుట్కా, గంజాయి లాంటి వాటితో అక్రమ వ్యాపారాలు చేసే వారి పట్ల కఠినంగా వ్యవహరించాలని ఐజి ఆదేశించారు. ఇలాంటి అక్రమ వ్యాపారాలపై రాష్ట్ర ప్రభుత్వం చాలా కృతనిశ్చయంతో ఉన్నదని, వీటిని సమూలంగా నిర్మూలించాల్సిన బాధ్యత పోలీసు శాఖపై ఉందని, సిబ్బంది సమన్వయంతో టీం వర్క్ గా పని చేయాలని తెలిపారు.

అనంతరం మీడియా సమావేశం నిర్వహించినారు. జిల్లాలో అక్రమ వ్యాపారాలను నిరోధించడానికి పోలీసు శాఖ పటిష్టంగా పని చేస్తున్నది అన్నారు. సరిహద్దు వెంట చెక్ పోస్ట్ లు ఏర్పాటు చేసి నిరంతర తనిఖీలు చేస్తున్నాము అని తెలిపినారు. ప్రభుత్వ పంపిణీ బియ్యమును అక్రమ వ్యాపారం చేయడం, ఇసుక అక్రమ రవాణా, గుట్కా వ్యాపారం, గంజాయి రవాణా వినియోగం, జూదం లాంటి వి సమాజానికి హానికలిగించేవి అని, వీటి నివారణకు పని చేస్తున్నాము అన్నారు. పిడిఎస్ బియ్యం అక్రమ రవాణాలో అలవాటుగా నేరాలకు పాల్పడ్డ నరసింహారావు, జగదీష్ అనే వారిపై పిడి యాక్ట్ నమోదు చేశాం అన్నారు. బియ్యం అక్రమ రావణాతో అనుమానం ఉన్న ఆరు గురు వ్యక్తులను తీసుకొచ్చి ఎస్పీ ఆధ్వర్యంలో విచారణ చేస్తున్నాము అన్నారు. ఇసుక అక్రమ రవాణాపై కేసులు నమోదు చేసి బైండోవర్ చేస్తున్నాము అన్నారు. అక్రమ



రవాణాకు సహకరిస్తే సిబ్బందిపై శాఖాపరమైన చర్యలు ఉంటాయి అన్నారు. గంజాయి రవాణా, వినియోగం, అమ్మకం చేసే వారిని గుర్తించి కేసులు నమోదు చేస్తున్నామనీ, కౌన్సెలింగ్ ఇస్తున్నాము అని తెలిపినారు. సన్న వరి కి ప్రభుత్వం బోనస్ ఇస్తున్న సందర్భంగా వరిధాన్యం కు సంభందించి ఇతర సిబ్బందితో సమన్వయంతో పని చేస్తూ మన రాష్ట్రం లోకి ఇతర రాష్ట్రాల ధాన్యం రాకుండా చేస్తున్నాము ఆన్నారు.

ఈ సమావేశం నందు నల్గొండ జిల్లా ఎస్పీ ఇంచార్జీ సూర్యాపేట ఎస్పీ శరత్ చంద్ర పవార్, అదనపు ఎస్పీ నాగేశ్వరరావు, డిఎస్పి లు రవి శ్రీధర్ రెడ్డి, సీఐ లు, ఎస్సై లు ఉన్నారు.

### గ్రూప్ -2 పరీక్షకు పటిష్ట బందోబస్తు.

ఈనెల 15వ, 16వ తేదీలలో నిర్వహించనున్న గ్రూప్-2 పరీక్షకు సంబంధించి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కార్యాలయం నుండి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ నందు జిల్లా పోలీస్ కార్యాలయం నుండి ఐ జి సత్యనారాయణ, ఇంచార్జ్ ఎస్పి శరత్చంద్ర పవర్ , అదనపు ఎస్పీ నాగేశ్వరరావు హాజరయ్యారు.

జిల్లాలో సూర్యాపేట పట్టణంలో 30 పరీక్షా కేంద్రాలు, కోదాడ పట్టణంలో 19 పరీక్షా కేంద్రాలు ఉన్నాయి అని ఐ జి సత్యనారాయణ తెలిపినారు, అన్ని పరీక్షా కేంద్రాల వద్ద పోలీసు బందోబస్తు ఏర్పాటు చేస్తున్నాము ఆన్నారు.

## రబింద్రాలో ఘనంగా గీతా జయంతి ఉత్సవాలు

**ముధోల్ జోర్దార్ ప్రతినిధి**





మండల కేంద్రమైన ముధోల్ లోని రబింద్రా ఉన్నత పాఠశాలలో బుధవారం గీతా జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు భగవద్గీత్ గీత మహత్యాన్ని ప్రిన్సిపల్ అసంవార్ సాయినాథ్ వివరించారు. భగవద్గీత ఎంతో పవిత్రమైనదని మానవుని జీవితంలో వచ్చే ప్రతి సమస్యకు పరిష్కారం చూపిందని తెలిపారు. విద్యార్థి దశ నుండి పవిత్ర గ్రంథాలను అధ్యయనం చేయడం వల్ల ఆధ్యాత్మిక జ్ఞానాన్ని పెంపొందించుకోవచ్చు అన్నారు. ముఖ్యంగా ఆధ్యాత్మిక జ్ఞానమే ఉన్నతమైన జీవితానికి దిశా నిర్దేశం చేస్తుందన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు గీతామాహత్యాన్ని ఉపన్యాసం ద్వారా తోటి విద్యార్థులకు వివరించారు. అనంతరం విద్యార్థులకు భగవద్గీత ప్రతులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ రాజేందర్, డైరెక్టర్ పోతన్న యాదవ్, చైర్మన్ భీమ్రావు దేశాయ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా ప్రజ్ఞ- చేతన్ రెడ్డి ల వివాహం

**మడికొండ ప్రతినిధి.**





హనుమకొండలోని వినాయక కన్వెన్షన్ లో భూపాలపల్లి జిల్లా గొర్లవీడు గ్రామానికి చెందిన మందల రఘునాథరెడ్డి- శ్రీ రంజని దంపతుల కుమార్తె ప్రజ్ఞా రెడ్డి వివాహము,హైదారాబాద్ కి చెందిన రావుల నర్సింహారెడ్డి రజిత దంపతుల చిన్న కుమారుడు రావుల చేతన్ రెడ్డితో అంగరంగ వైభవంగా జరిగింది. ఈ పెళ్లికి బంధుమిత్రులు పెద్ద ఎత్తున తరలివచ్చి నూతన వధూవరులను ఆశీర్వదించారు. వారి వివాహ కార్యక్రమానికి జనగామ మాజీ శాసనసభ్యులు ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి పద్మ దంపతులు,మందల సరోజన సమ్మీ రెడ్డి రావుల శ్రీధర్ రెడ్డి,రెడ్డి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు గోపు జైపాల్ రెడ్డి పిఆర్టియు రాష్ట్ర అధ్యక్షులు పిన్గిలి శ్రీపాల్ రెడ్డి ,రెడ్డి హనుమకొండ జిల్లా అధ్యక్షులు మంథల తిరుపతిరెడ్డి,ప్రధాన కార్యదర్శి శ్రీహరి, వరంగల్ జిల్లా అధ్యక్షులు ఈదినోటి రవీందర్ రెడ్డి,నక్కి రెడ్డి మహేందర్,పటేల్ శ్రీనివాస్ రెడ్డి,మాల్కొండ రెడ్డి
మందల రవీందర్ రెడ్డి,కోమల్ రెడ్డి కామిడి సతీష్ రెడ్డి శ్రీదేవి దంపతులు పాడి నిరంజన్ రెడ్డి శ్రీలత పురు షోత్తం రెడ్డి,సరస్వతి, యాదవ రెడ్డి,నీరజ,వెంకట రెడ్డి, లక్ష్మ రెడ్డి,రంగా రెడ్డి దంపతులు,చిట్టి రెడ్డి మహేందర్ రెడ్డి రమాదేవి దంపతులు కామిడి సరిత,శ్రీధర్ రెడ్డి, చిట్టి రెడ్డి ప్రభాకర్ రెడ్డి,మారం ప్రమీల నర్సింహ రెడ్డి, మూల రజిత తిరుపతి రెడ్డి ,రాజిరెడ్డి పుష్పలీల దంపతులు,ఎండ పల్లి రాజు రెడ్డి,సులోచన, తిరుపతి రెడ్డి మమతా దంపతులు లక్కాకుల సమ్మయ్య నల్లరాజు పాల్ రెడ్డి పద్మజ అమిత శ్రీ వర్ధన్ రెడ్డి ఇంద్రసేనారెడ్డి రామిరెడ్డి, నల్ల సమ్మక్క శారద పాపి రెడ్డి, కిషన్ రెడ్డి శారద దంపతులు సురేందర్ రెడ్డి దంపతులు హాజరై నూతన వధ్ద వరం ఆశీర్వదించారు అనంతరం వారి ఆతిథ్యాన్ని స్వీకరించి వెళ్లారు. ఈ పెళ్లి కార్యక్రమానికి పెద్ద ఎత్తున గొర్లవీడు ,రాయపర్తి, హైదరాబాద్, హనుమకొండ నుంచి బంధుమిత్రులు తరలివచ్చి నూతన జంటను ఆశీర్వదించారు.

# సీఎం కప్ మండల స్థాయి ఆటల పోటీలు

**పెద్దపల్లి( రామగిరి) జోర్దార్ ప్రతినిధి**





రామగిరి మండలం సెంటినరి కాలనీలోని జెఎన్టియు మంథని ఇంజనీరింగ్ కళాశాల ఆవరణంలో మండల స్థాయి సీఎం కప్ పోటీలు నిర్వహించడం జరుగుతుందని ఎంపీడీఓ శైలజారాణి తెలియజేశారు. 9 గంటలకు కబడ్డీ (పురుషులకి, మహిళలకి) జూనియర్ సీనియర్ విభాగంలో మరియు ఖోఖో ( పురుషులు,మహిళలు) అండర్ 18 విభాగంలో బాల, బాలికలకు క్రీడలను తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలో జరుగుతున్నాయని తెలియజేశారు. వివిధ క్రీడల్లో తెలంగాణ సీఎం కప్ మండల స్థాయి పోటీల్లో పాల్గొంటున్న క్రీడా క్రీడాకారులు అందర్నీ ఉద్దేశిస్తూ రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించాలని మండల స్థాయిలో ప్రతిభ కనబరిచి ముందుకు సాగాలని ఈ వివిధ క్రీడాలను నిర్వహించడం జరుగుతుంది. విద్యతోపాటు ఆట పోటీల్లో కూడా ముందుండాలని మేధాశక్తి ఆలోచన విధానం పెంచుతుందని. విజయం సాధించిన సాధించకపోయినా క్రీడా స్ఫూర్తితో ముందుకు సాగాలని యువత మొబైల్స్, చెడ్డ త్రోవ పట్టకుండా, చక్కటి విద్య అందిస్తున్న తల్లిదండ్రులు, గురువులు చెప్పిన మాట వినాలని మంచి మార్గంలో నడిచి ఈ దేశానికి నేటి బాలలే రేపటి పౌరులు అనే నినాదంతోని ముందుకు సాగాలని ఇక్కడ ఉన్న విద్యార్థిని విద్యార్థులు , క్రీడాకారుల అందరికీ నా హృదయపూర్వక శు భాకాంక్షలు అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి ఆఫీసర్స్ ఎమ్మార్వో రామ్మోహన్ రావు గారు ఎంఈఓ కొమురయ్య గారు ఎస్సై చందన్ కుమార్ గారు గ్రామపంచాయతీ ఆఫీసర్లు,సీనియర్ క్రీడాకారులు స్కూల్ ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పిటి సార్లు పాల్గొన్నారు

# గ్రూప్ 2 పరీక్షలను సజావుగా నిర్వహించాలి

**:అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్**

**(నిర్మల్ జోర్దార్ ప్రతినిధి)**




గ్రూప్2 పరీక్షలను సజావుగా నిర్వహించేందుకు అధికారులందరు సమన్వయంతో పనిచేయాలని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ తెలిపారు.
బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో గ్రూప్ 2 పరీక్షల నిర్వహణపై చీఫ్ సూపరిండెంట్లు, అబ్జర్వర్లు, లోకల్ రూట్ అధికారులు,, జాయింట్ రూట్ అధికారులకు లకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, గ్రూప్ 2 పరీక్షల నిర్వహణలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు. ఈ నెల 15, 16న నిర్వహించనున్న గ్రూప్ 2 పరీక్షలకు జిల్లాలో 8080 మంది అభ్యర్థులు పరీక్షలు రాయనున్నారని, ఇందుకు గాను నిర్మల్ పట్టణంలో 24 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిబంధనలను కచ్చితంగా పాటించాలని సూచించారు. ప్రతి పరీక్ష కేంద్రంలో సీసీ కెమెరా లు,త్రాగునీరు, వైద్య సిబ్బంది ని ఏర్పాటు చేయాలనీ అన్నారు. పరీక్ష పత్రాల రవాణా భద్రతపై పర్యవేక్షణ చేయాలన్నారు. అభ్యర్థులను క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించిన తర్వాతనే కేంద్రంలోకి అనుమతించాలని సూచించారు. అనంతరం గ్రూప్ 2 నిర్వహణలో తీసుకోవలసిన చర్యలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అధికారులకు అవగాహనా కల్పించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో రీజినల్ కోఆర్డినేటర్ పీజి రెడ్డి,అధికారులు యు. రవికుమార్,చీఫ్ సూపరిండెంట్లు,అబ్జర్వర్ లు,తదితరులు పాల్గొన్నారు

# ఇందారం పాఠశాలలో ఘనంగా భారతీయ భాషోత్సవం

**(జోర్దార్ ప్రతినిధి - మంచిర్యాల)**

మండలంలోని ఇందారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం ప్రఖ్యాత సాహితీవేత్త సుబ్రహ్మణ్య భారతి గారి జయంతిని పురస్కరించుకొని భారతీయ భాషోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వక్తలు ఆయన సాహిత్యాన్ని విద్యార్థులకు పరిచయం చేసారు. సంఘసంస్కర్తగా, స్వాతంత్ర సమర యోధుడుగా, దైవభక్తి, దేశభక్తిని ప్రబోధించిన సుబ్రహ్మణ్య భారతి గారి జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలని కొనియాడారు. వివిధ రాష్ట్రాల్లోని ప్రజలు మాట్లాడుతున్న భాషను గురించి వివరించారు. ఒక ప్రాంతం యొక్క ప్రజల జీవన విధానాన్ని తెలుసుకోవాలంటే అందుకు ఆ భాషలో వెలువడిన సాహిత్యమే ఆధారమన్నారు. అందుకని వివిధ భాషల మధ్య అనువాదం ప్రధాన భూమిక వహిస్తుందని తమ ప్రసంగాల్లో వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రవీంద్రనాథ్ ఠాగూర్, ప్రేమ్ చంద్, శైలేంద్ర కుమార్, డాక్టర్ సింగిరెడ్డి నారాయణరెడ్డి తదితర ప్రసిద్ధ కవుల రచనల్లోని అంశాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయురాలు కె. రమాదేవి, ఉపాధ్యాయులు, పి.విజయలక్ష్మి, గోపగాని రవీందర్, ఎం రమేష్., కే రమేష్, పి మంజుల, జి. సంధ్యారాణి, ఎన్.పద్మ బి. నవీన్ తదితరులు పాల్గొన్నారు. సుబ్రహ్మణ్య భారతి చిత్రపటానికి ఘనంగా పూలమాలతో నివాళులర్పించారు.

# బీజేపీ ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టాలి

**సీపీఐ(ఎం) పార్టీ నాలుగో మండల మహాసభ**


**(జోర్దార్ ప్రతినిధి హసన్ పర్తి)**




హనుమకొండ జిల్లా సిపిఐ(ఎం)కార్యదర్శి వర్గ సభ్యులు సారంపల్లి వాసుదేవరెడ్డి బుధవారం హసన్ పర్తి మండల కేంద్రంలోని మహాలక్ష్మి ఫంక్షన్ హాల్ లో సీపీఐ (ఎం ) పార్టీ నాలుగో మండల మహాసభలో పాల్గొని బిజెపి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశానికి సీపీఐ (ఎం ) మండల కమిటీ సభ్యులు పుల్ల అశోక్ అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సారంపల్లి వాసుదేవ రెడ్డి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గాద ప్రభాకర్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టాలని,మండలంలో సిపిఎం పార్టీని బలోపేతం చేయాలని అన్నారు. జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం. చుక్కయ్య మాట్లాడుతూ కేంద్రం అమలు చేస్తున్న నల్ల చట్టాలను వెనక్కి తీసుకోవాలని,కేంద్ర ప్రభుత్వము ఇంటికో ఉద్యోగం ఇస్తానని ఇప్పటివరకు ఆ ఊసే లేదనిఅన్నారు. అనంతరం పార్టీ మండల కార్యదర్శిగా గుమ్మడి రాజుల రాములు నుఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కమిటీ సభ్యులుగా పుల్ల అశోక్ ,వేలు రజిత ,పద్మ ,గబ్బర్ సతీష్ ,రమేష్ ,సుమన్ ,ఎండి అనిషా ,మౌనిక లను ఏకగ్రీవంగాఎన్నుకున్నారు . ఈ కార్యక్రమంలో సీపీఐ (ఎం ) నాయకులు చక్రపాణి, , పుల్ల అశోక్,మంద సుచందర్, వేలు రజిత,జూకంటి పద్మ, సతీష్, దేవరకొండ రమేష్, వేలు సుమన్, ఎండీ అనిఫా, నాంపల్లి మౌనిక, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన మంథని బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తొట్ల తిరుపతి యాదవ్ గారు

**పెద్దపల్లి రామగిరి జోర్దార్ ప్రతినిధి**



ఈ రోజు రామగిరి మండలం పన్నూర్ గ్రామం లో
%జచీజూూ% క్లబ్ లో కొత్త కళ్యాణి - శ్రీనివాస్ గార్ల కూతురు నవీన-సందీప్ గార్ల వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి, శు భాకాంక్షలు తెలియజేసిన మంథని బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తొట్ల తిరుపతి యాదవ్ గారు
ఈ కార్యక్రమం లో పన్నూర్ తాజా మాజీ ఎంపీటీసీ చిందం మహేష్,%ంఠ% సెల్ అధ్యక్షుడు కండె పోషం,టౌన్ అధ్యక్షుడు గిరవెన ప్రవీణ్, వీణవంక శ్రీధర్ కాటం సత్యం కాంగ్రెస్ యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# ముగిసిన కంపెనీ స్థాయి అథ్లెటిక్స్ , స్విమ్మింగ్, త్రో బాల్ పోటీలు

**పెద్దపల్లి రామగిరి జోర్దార్ ప్రతినిధి**




సింగరేణి కంపెనీ కాలరిసులో పాల్గొన్న క్రీడాకారులు క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించి, కోల్ ఇండియా స్థాయిలో సింగరేణి సంస్థ పేరు నిలబెట్టాలని రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు అన్నారు.
రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా వర్క్ పీపుల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రెండు రోజులుగా నిర్వహించిన కంపెనీ స్థాయి అథ్లెటిక్స్ , స్విమ్మింగ్, త్రో బాల్ పోటీలలో భాగంగా బుధవారం రాణి రుద్రమదేవి క్రీడా ప్రాంగణం నందు ముగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావుముఖ్య అతిథిగా పాల్గొని విజేతలకు బహుమతులు అందజేశారు.
ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆటల పోటీలలో గెలుపు ఓటములు తాత్కాలికమని , కావున క్రీడాకారులు పట్టు వదలకుండా సాధన చేస్తే విజయం తప్పకుండా వరిస్తుందని అన్నారు. క్రీడాకారులు క్రమం తప్పకుండా సాధన చేస్తూ కోల్ ఇండియా స్థాయి పోటీల్లో రాణించి సంస్థకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు. ఈ పోటీలను నిర్వహించడంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా, విజయవంతం చేయడంలో కృషి చేసిన నిర్వాహకులందరికీ అభినందనలు తెలిపారు. ఈ పోటీలలో పాల్గొన్న క్రీడాకారులు వారి అభిప్రాయాలను తెలియజేస్తూ పోటీల సందర్భంగా చాలా చక్కని వసతులు, ఏర్పాట్లు చేశారని అన్నారు. ఎలాంటి విభేదాలకు తావివ్వకుండా నిర్వాహకులు ఈ పోటీలను నిర్వహించడం సంతోషకరమన్నారు.
ఈ పోటీల్లో బెల్లంపల్లి-మందమర్రి, శ్రీరాంపూర్, రామగుండం -1%ఓ%2, రామగుండం 3 -భూపాలపల్లి, మణుగూరు-ఇల్లందు, కార్పోరేట్-కొత్తగూడెం రీజియన్ల నుండి సుమారు 300 మంది క్రీడాకారులు 49 విభాగాల్లో పాల్గొన్నారు.
ఈ కార్యక్రమంలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు యం. రామచంద్రారెడ్డి, ఎన్. శ్రీనివాసరావు, అధికారుల సంఘం అధ్యక్షుడు సి.హెచ్. వెంకటరమణ, ఎస్వోటుజియం జి.రఘుపతి, పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, అధికారులు షబ్బిరుద్దీన్, గుర్రం శ్రీహరి, గౌరవ కార్యదర్శి వి.సునీల్ ప్రసాద్ , అసిస్టెంట్ స్పోర్ట్స్ సూపర్వైజర్ జాన్ వెస్లి, స్పోర్ట్స్ కోఆర్డినేటర్ నరసింహ రెడ్డి, ఇతర అధికారులు, స్పోర్ట్స్ సూపర్వైజర్లు, కార్మిక సంఘాల నాయకులు, సీనియర్ క్రీడాకారులు, క్రీడాకారులు పాల్గొన్నారు

## జిల్లాస్థాయి క్రీడలకు సెయింట్ థామస్ విద్యార్థి ఎంపిక.

**జమ్మికుంట జోర్దార్ ప్రతినిధి.**

మండల స్థాయి సీఎం కప్ టోర్నమెంట్ లో రాణించిన సెయింట్ థామస్ విద్యార్థి.

జమ్మికుంట మండల స్థాయిలో బుధవారం బాలుర ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించిన సీఎం కప్ టోర్నమెంట్ లో అథ్లెటిక్స్ విభాగంలో సబ్ జూనియర్ కేటగిరిలో ట్రయతిన్ రన్నింగ్ 400,100, మీటర్స్ మరియు లాంగ్ జంప్ లో వి. సాయి హర్షిత్ మండల స్థాయిలో ప్రథమ స్థానం సాధించి జిల్లా స్థాయికి ఎంపికయ్యారని పాఠశాల కరస్పాండెంట్ %డ% ప్రిన్సిపల్ ఫాదర్ శరన్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వారు జిల్లా స్థాయికి ఎంపికైన విద్యార్థిని అభినందించారు. విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లో కూడా రాణించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



# దైవభక్తితోనే .. విజయాలు సాధిస్తారు

**మేడ్చల్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇంఛార్జీ మహేందర్రెడ్డి, మాజీ మేయర్ మేకల కావ్య**

**జవహర్ నగర్ డిసెంబర్ 11( జోర్దార్ ప్రతినిధి)**



దైవానుగ్రహంతోనే విజయాలు సొంతమవుతాయని, ప్రజలందరిపై భగవంతుని ఆశీస్సులు ఉండాలని మేడ్చల్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇంఛార్జీ మహేందర్రెడ్డి, మాజీ మేయర్ మేకల కావ్య అన్నారు. జవహర్ నగర్ కార్పొరేషన్లో బుధవారం అయ్యప్ప మహాపడిపూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా మహేందర్రెడ్డి, మాజీ మేయర్ మేకల కావ్య హాజరై మాట్లాడుతూ ప్రేమ, భక్తి లేనిచోట దైవం ఉండదని, సహజమైన, విశుద్ధమైన ప్రేమద్వారా భగవంతుని కృషను మానవుడు పొందగలుగుతాడని అన్నారు. భక్తిమార్గంతోనే మానసిక ప్రశాంతత కలుగుతుందని, ప్రతి ఒక్కరూ దైవమార్గంలో వెళ్లాలని సూచించారు. అనంతరం అయ్యప్పస్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ జిట్టా శ్రీవాణిశ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచ్ శంకర్ గౌడ్, బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కొండల్ ముదిరాజ్, నాయకులు ఎల్లస్వామి, మహేశ్, ప్రసాద్, శ్రీరాములు, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## వరి కొయ్యల కాల్చద్దు నేలకు, పర్యావరణానికి తీవ్ర అనర్థాలు

**స్పష్టం చేస్తున్న నిపుణులు రైతుల్లో అవగాహన కల్పించేందుకు ప్రభుత్వ కార్యాచరణ**

**జమ్మికుంట జోర్దార్ ప్రతినిధి.**



జమ్మికుంట కృషి విజ్ఞాన కేంద్రంలో వ్యవసాయ శిక్షణ పొందుతున్న మల్లారెడ్డి యూనివర్సిటీలో బీఎస్సీ అగ్రికల్చర్ చదువుతున్న విద్యార్థినిలు గ్రామీణ కృషి అనుభవ కార్యక్రమంలో భాగంగా ఆబాది గ్రామంలో రైతులకు అవగాహన కల్పించారు. రాష్ట్ర వ్యాప్తంగా యంత్రాలతో వరి కోతలు ముగిసిన వెంటనే కొయ్యలను రైతులు దహనం చేస్తున్నారు. గత రెండేళ్లుగా ఊరూరా ఇదే ప్రక్రియ జరుగుతోంది. వరికోతలకు యంత్రాలను వినియోగిస్తుండడంతో.. పొలాల్లో ఎత్తయిన కొయ్యలు మిగిలిపోతున్నాయి. రెండో పంట వేసేందుకు వీలుగా.. వాటిని రైతులు తగలబెడుతున్నారు. దీంతో భూమిలో సేంద్రియ కర్బన శాతం తగ్గి.. కొంతకాలానికి నిస్సారంగా మారుతుందని నిపుణులు చెబుతున్నారు.

వరికొయ్యలను కాల్చే సమయంలో మంటలు చుట్టుపక్కల పొలాలకు అంటుకుంటున్నాయి. ఇతర పంటలకు నష్టం వాటిల్లుతుంది. రైతులు ప్రమాదాల భారిన పడుతున్నారు. గత ఏడాది ఒక రైతు చనిపోయారు. రైతులు వరి వంట కోశాక.. కొయ్యలను కాల్చడం అన్ని విధాల నష్టదాయకం. వరి కొయ్యలు భూమిలో కుళ్ళి పోయేలా కలియదున్నాలని అవగాహన కలిపిస్తున్నాం .

ఈ కార్యక్రమంలో రైతులు కొమురయ్య, రవీందర్, విద్యార్థినిలు వాసవి, ప్రవళిక ,మౌనిక,నవ్య, నిషిత,పావని,ప్రగతి , సాత్విక పాల్గొన్నారు.

## మోహన్ బాబు పై హత్యా నేరం కేసు నమోదు చేయాలి

**ఇచ్చిన పద్మశ్రీ అవార్డును ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలి.**

**జర్నలిస్టులపై దాడిని ఖండించిన మంచిర్యాల జర్నలిస్టులు.**

**(మంచిర్యాల జోర్దార్ ప్రతినిధి)**








వృత్తిలో భాగంగా వార్త సేకరణకు వెళ్లిన టీవీ9 జర్నలిస్టు రంజిత్ పై దాడి చేసి, హత్యాయత్నం చేసిన సినీ నటుడు మోహన్ బాబు పై హత్యా నేరం కేసు నమోదు చేయాలని, ప్రభుత్వం ఇచ్చిన పద్మశ్రీ అవార్డును తిరిగి వెనక్కి తీసుకోవాలని, మంచిర్యాల జిల్లా కేంద్రంలో స్థానిక జర్నలిస్టులు బుధవారం నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేసి, ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించి, సంఘటనను తీవ్రంగా ఖండించారు.

అనంతరం వారు మాట్లాడుతూ, ప్రజాస్వామ్యంలో ఫోర్త్ ఎస్టేట్ గా ఉన్న జర్నలిస్టులు వృత్తిలో భాగంగా జలపల్లి లో మోహన్ బాబు ఇంటి వద్ద జరుగుతున్న సంఘటనను ప్రజలకు తెలియజేయడానికి మాత్రమే వార్తా సేకరణ చేస్తుంటే, అకారణంగా గుండా లాగా, దాడి చేసి హత్యాయత్నం చేయటానికి ప్రయత్నించిన మోహన్ బాబు పై హత్య కేసు నమోదు చేయాలని, ప్రభుత్వం ఇచ్చిన పద్మశ్రీ అవార్డును వెనక్కి తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

ఇకముందు జర్నలిస్టులపై ఎవరు దాడి చేసిన ఊరుకునేది లేదని, తిరిగి దాడి చేయడానికి ఏమాత్రం వెనకాడేది లేదని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వివిధ టీవీ చానాళ్లకు కు, పత్రికలకు చెందిన జర్నలిస్టులు, పాల్గొనగా, వీరికి మద్దతుగా సిపిఐ నాయకులు రాముడుగు లక్ష్మణ్, రేగుంట చంద్రశేఖర్, పి ఓ డబ్ల్యు నాయకురాలు అందే మంగ, తదితరులు సంఘీభావం తెలిపి, మోహన్ బాబు దాడిని తీవ్రంగా ఖండించారు.

## వైకుంఠ ఏకాదశి మహోత్సవం కు అందుబాటులో ఆన్లైన్ టికెట్లు

**భద్రాద్రి జోర్ధార్ ప్రతినిధి**



భద్రాచల క్షేత్రము నందు ఈ నెల 31.12.2024 నుండి ప్రారంభము కానున్న వైకుంఠ ఏకాదశి మహోత్సవమును,అత్యంత వైభవముగా నిర్వహించుటకుగాను చర్యలు చేపట్టారు. ఇట్టి ఉత్సవములలో భాగంగా వచ్చే సంవత్సరం జనవరి 10.01.2025న జరుగనున్న శ్రీస్వామి వారి “ఉత్తర ద్వార దర్శనము”ను దర్శించుకునే , భక్తులు వారి,సౌకర్యార్ధమై ఆన్ లైన్ ద్వారా టిక్కెట్లు పొందుటకు ముందస్తుగా,అవకాశము కల్పించబడినది. ఉత్తర ద్వార దర్శనమును దర్శించగోరు భక్తులు, రూ?2,000/-లు, రూ?1,000/-లు, రూ? 500/-లు మరియు రూ?250/-లు విలువ గల సెక్టార్ టిక్కెట్లు మరియు ప్రత్యక్షముగా ఉత్తర ద్వార దర్శనమునకు హాజరు కాలేని భక్తుల సౌకర్యార్ధమై పరోక్ష సేవలు రూ?2,000/-లు మరియు రూ?1,000/- లను భద్రాద్రి వెబ్సైట్, ద్వారా ది.11.12.2024న ఉదయం గం॥ 11.00ల నుండి బుకింగ్ సదుపాయము కల్పించబడినది. ఆన్లైన్ నందు టిక్కెట్లు బుక్ చేసుకున్న భక్తులు ది. 25.12.2024 నుండి ది.10.01.2025న తేర్ఘా? గం॥5:00ల వరకు దేవస్థాన తానీషా కళ్యాణ మండపం కార్యాలయం నందు ( సిఆర్ఓ) ఒరిజినల్ టిక్కెట్లను పొందవచ్చు అని,కార్యనిర్వహణ అధికారి ఎల్. రమాదేవి పత్రికాముఖంగా, తెలియజేస్తున్నారు.

## అత్యధిక విద్యార్థుల ఉత్తీర్ణతే లక్ష్యంగా లెక్చరర్లు చర్యలు తీసుకోవాలి

**మంచిర్యాల డి ఐ ఈ ఓ, అంజయ్య.**

**(మంచిర్యాల జోర్దార్ ప్రతినిధి)**



మంచిర్యాల జిల్లాలో ఇంటర్మీడియట్ విద్యార్థులు అత్యధిక ఉత్తీర్ణతే లక్ష్యంగా, లెక్చరర్లు విద్యా బోధన చేస్తూ చర్యలు చేపట్టాలని మంచిర్యాల జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి (డి ఐ ఈ ఓ) అంజయ్య అన్నారు.

బుధవారం బెల్లంపల్లిలోని సోషల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాల మరియు ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలను సందర్శించి లెక్చరర్లతో సమావేశాన్ని ఏర్పాటు చేసి విద్యార్థుల పట్ల అవలంబించాల్సిన, చేపట్టాల్సిన, చర్యలకు పై దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన జోర్దార్ ప్రతినిధితో మాట్లాడుతూ, రానున్న ఇంటర్మీడియట్ పరీక్షల్లో మంచిర్యాల జిల్లాలో విద్యార్థులు అత్యధిక శాతం ఉత్తీర్ణత సాధించాలని, అందుకే విద్యార్థుల విషయంలో ప్రభుత్వం ఇచ్చిన 90 రోజుల ప్రత్యేక పీరియడ్స్ లో ప్రత్యేక శ్రద్ధ చూపెడుతూ విద్యార్థులకు బోధన చేయాలని, ఫెయిల్ అయిన విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకొని బోధన చేపట్టాలని, ఒక్క విద్యార్థి కూడా ఆబ్సెంట్ కాకుండా కాలేజీకి వచ్చే విధంగా తగు చర్యలు తీసుకొని విద్యాబోధన చేయాలని, ఆయన సిబ్బందికి సూచించారు.

అవసరమైతే పేరెంట్స్ తో సమావేశం ఏర్పాటు చేసి విద్యార్థులు కళాశాలకు విధిగా వచ్చేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో లెక్చరర్లు, ఉపాధ్యాయులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## మోడల్ స్కూల్ విద్యార్థులకు యాంటీ డ్రగ్స్ పై అవగాహన సదస్సు

**(వీణవంక జోర్దార్ విలేకరి)**

వీణవంక మండలం లోని ఘణ్ముక్ల మోడల్ స్కూల్ లో బుధవారం రోజూ యాంటీ డ్రగ్స్ పై అవగాహన సదస్సును నిర్వహించారు.ఈ సందర్భంగా అబ్కారి శాఖ ఎస్ ఐ సౌమ్య మాట్లాడుతూ ప్రస్తుతం సమాజాన్ని పట్టిపీడిస్తున్న అంశం మత్తు పదార్థాల వినియోగం అని అన్నారు. యువత మత్తుకు బానిసలై వారి జీవితాలను నాశనం చేసుకుంటున్నారని, విద్యార్థులు మత్తుపదార్థాలకి బానిసలు కావొద్దని..మత్తుపదార్థాలకు బానిసలు కాకుండా యువత బంగారు భవిష్యత్తును కాపాడుకోవాలి అని అన్నారు. మత్తు పదార్థాలను వినియోగం వల్ల కలిగే అనర్థాలను విద్యార్థులకు వివరించి అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మరియు ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు





## భగవద్గీత ఒక మత గ్రంథం కాదు..... వేరే దేశాలలో భగవద్గీతను పారాయణం చేస్తున్నారు

**:మంచిరాల నాగభూషణం**

**(నిర్మల్ జోర్దార్ ప్రతినిధి)**



భగవద్గీత ఒక మత గ్రంథం కాదని,ఇతర దేశాల్లో సైతం భగవద్గీతను పారాయణం చేస్తున్నారని విజయ పాఠశాల కరస్పాండెంట్ మంచిరాల నాగభూషణం తెలిపారు.గీతా జయంతిని పురస్కరించుకుని యువ గీత శత శ్లోక పారాయణం లో భాగంగా జిల్లా కేంద్రంలో బుధవారం హైందవి ఫౌండేషన్,విజయ పాఠశాల సంయుక్తంగా కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా 120 మంది విద్యార్థులు భగవద్గీతలోని వంద శ్లోకాలను పారాయణం చేశారు. అనంతరం మంచిరాల నాగభూషణం మాట్లాడుతూ భగవద్గీత ఒక మత గ్రంథం కాదని,ముస్లిం,క్రిస్టియన్ దేశాలకు చెందిన సౌదీ అరేబియా, దుబాయ్,కెనడా,బ్రిటన్ లాంటి దేశాలు భగవద్గీతను ప్రచురించి తమ భాషలోకి ప్రచురించి ప్రతి పాఠశాలలో భారతదేశానికి చెందిన అధ్యాపకులచే పారాయణం చేస్తున్నారని ఆయన తెలిపారు.శ్రీకృష్ణుడు 5000వేల సంవత్సరాల కిందట అర్జునుడికి వేద జ్ఞానం సారాన్ని,జీవిత అంతిమ లక్ష్యం గురించి గీత బోధనతో జ్ఞానోదయం చేశారని తెలిపారు.2025లో లక్ష మంది పాల్గొనె గీతా పారాయణం లో, పాఠశాల నుండి 1000 మంది విద్యార్థులు పాల్గొనే విధంగా కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ సామ మోహన్ రెడ్డి, ఎగ్జిక్యూటివ్ సభ్యులు విజయలక్ష్మి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు

## కాల నాగులు

చాక్లెట్ తాయిలంగా ఇచ్చి
చెట్ల చాటుకు తీసుకెళ్లి
చిన్నారి బతుకుల్ని చిదిమేసి
వీధుల్లో దర్జాగా తిరిగే మృగాలు

ఉద్యోగాల పేరిట వలవేసి
మాన ప్రాణాల్ని హరించి
మగువల మేధస్సు కాల్చేసి
ఏసీ గదుల్లో సేదతీరే ఆఫీసర్లు

డ్యూటీ నుంచి అర్ధరాత్రి స్కూటర్లో
ఇంటికి వెళుతున్న డాక్టరమ్మను
అడ్డగించి పైశాసికంగ అనుభవించి
మర్మాంగాల్ని కోసే గంజాయిబ్యాచ్

నిర్భయ నుంచి నేటి దిశ వరకు
మహిళా భద్రతకు ఎన్ని చట్టాలు!
ఒక్క సెల్ ఫోన్ కాల్ చాలంటూ
పాలకుల వుత్తుత్తి ఘీంకారాలు

తల్లులు కాబోయే బిడ్డల్ని
కామంతో కాటేసే కాలనాగులు
ఆడమనిషిలో మనసును చూసే
రోజులు ఎప్పుడొస్తాయో కదా!?



**పేరూరు బాలసుబ్రమణ్యం,**
**సెల్-98492 24162**

## ముధోల్లో మరదలిపై కత్తితో వదిన దాడి



ముధోల్ జోర్దార్ ప్రతినిధి

మరదలిపై వదిన కత్తితో దాడికి పాల్పడిన ఘటన బుధవారం మండల కేంద్రమైన ముధోల్లో చోటు చేసుకుంది. స్థానికుల వివరాల ప్రకారం మండల కేంద్రంలోని సాయి మాధవ్ నగర్ లో అద్దెకు ఉంటున్న ఎస్బీఐ ఉద్యోగి హనుమంత్ రావు భార్య అశ్విని ఆయన చెల్లి రిచాపై మారు వేషంలో వచ్చి కత్తితో దాడికి పాల్పడింది. గమనించిన స్థానికులు వెంటనే బాధితురాలిని హుటాహుటిన భైంసా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉందని ముధోల్ సిఐ జి. మల్లేష్ పేర్కొన్నారు

## ఇందిరమ్మ ఇండ్ల సర్వే వేగవంతం చేయండి

**మున్సిపల్ కమిషనర్ మొహమ్మద్ అయాజ్**

జమ్మికుంట జోర్దార్ ప్రతినిధి .



జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలో నిర్వహిస్తున్న ఇందిరమ్మ ఇండ్ల సర్వే వేగవంతం చేయాలని మున్సిపల్ కమిషనర్ మొహమ్మద్ అయాజ్ అన్నారు. బుధవారం మున్సిపాలిటీ పరిధిలోని12, 23, 24, 25,26, 27 పలు వార్డులలో స్వయంగా కమిషనర్ మొహమ్మద్ ఆయాజ్ పర్యటించారు. సర్వే చేస్తున్న తీరును ఆయన పరిశీలించారు. వార్డు ఆఫీసర్లు విధిగా ప్రతి దరఖాస్తు దారుని ఇంటికి వెళ్లి సర్వే పనులు అన్ లైన్ లో పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ జి రాజిరెడ్డి తో పాటు పలువురు వార్డు ఆఫీసర్లు పాల్గొన్నారు.

## భగవద్గీత గొప్పతనం గురించి మహనీయుల మాటలలో

భగవద్గీత : గీతా జయంతి

( మార్గశిర శు!! ఏకాదశి )
5000 స0 !! పూర్వ0

భగవద్గీతను సరిగా అన్వయి0చుకు0టే అనేక సమకాలీన సమస్యలకు పరిష్కార0 చూపుతు0ది.
జీవన దృక్పథ0 మార్చే ( ఎలా జీవి0చాలో బోధి0చే ) పరిపూర్ణ వ్యక్తిత్వవికాస గ్ర0థ0.

ఇది చావు క్యాసెట్ కాదు,నిద్ర పుచ్చే పుస్తక0 కాదు.

భగవద్గీత గొప్ప %మీుఖుస్త్రవఎవత్% గ్ర0థ0గా ప్రప0చ0 గుర్తిస్తో0ది . గీత ఆర0భ0 ధర్మ0తోనే . ఏ స0స్థ అయినా ధర్మ0 తో మొదలు కావాలి . అప్పుడే అది కలకాల0 నిలుస్తు0ది . ధర్మమున్నచోటే విజయ0 – విలువలు ముఖ్య0.

అలెగ్జా0డర్ కు ఆత్మ జ్ఞానాన్ని ప్రసాది0చిన గీతా శ్లోకం

యథార్థ గాథ

భారత దేశంపై దండయాత్ర చేస్తున్న సమయం లో ఓ అడవి మార్గాన తన సైన్యం తో వెళుతున్న అలెగ్జా0డర్ కు ఒక చెట్టు కి0ద ధ్యానంలో ఉన్న మహర్షి కనబడతాడు. తనకు గౌరవ పూరక0గా నిలబడి నమస్కరి0చలేదని ఆగ్రహం తో ఆ మహర్షిని తనవద్ద కు లాక్కొని రమ్మని సైనికుడిని ఆజ్ఞాపి0చాడు . అతడు మహర్షి వద్దకు వెళ్ళి తన ప్రభువు పిలుస్తున్నాడు రమ్ము అని ఆజ్ఞాపి0చాడు. భగవంతుడు తప్ప నాకు వేరే ఎవరూ ప్రభువు కాజాలరు . నేను రాను పో అంటాడు మహర్షి . అందుకు కోపోద్రికుడైన అలెగ్జా0డర్ మహర్షిని చంపడానికి కత్తి దూస్తాడు . అప్పుడా మహర్షి బిగ్గరగా నవ్వుతాడు . ఆశ్చర్యపోయిన అలెగ్జా0డర్ మహర్షి నవ్వుకు కారణం అడుగగా మహర్షి ఇలా అంటాడు .
ఆత్మ జ్ఞానం తెలియని నీవా నన్ను చ0పగలిగేది . ఆత్మకు మరణం లేదంటూ

ఈ క్రి0ది భగవద్గీత శ్లోకాన్ని చదివి అర్థం వివరిస్తాడు.

భగవద్గీత 2-23

“ నైనం ఛిందంతి శస్త్రాణి నైనం దహతి పావకః ఎ
న చైనం క్లేదయంత్యాపో న శోషయతి మారుతః ఎఎ ”

తాత్పర్యం

“ ఈ ఆత్మను శస్త్రాలు ఛేదించలేవు బీ అగ్ని దహించలేదు బీ నీరు తడపలేదు బీ గాలి ఆరబెట్టనూ లేదు. ”

అలా ఆత్మ జ్ఞానం పొ0దిన అలెగ్జా0డర్ మరణం తర్వాత తన రె0డు చేతులను శవ పేటిక ను0డి బయట పెట్టి స్మశానానికి తీసుకెళ్ళి ప్రజలకు ఎన్నో రాజ్యాలు జయి0చిన అలెగ్జా0డర్ మరణం తర్వాత వట్టి చేతులతోనే పోతున్నాడనే సందేశాన్ని ప్రజలకు అందజేయాలని కోరుకు0టాడు .

ఉత్తమ జ్ఞానార్జన ఎలా ?

భగవద్గీత శ్లోకం 4-34

“ తద్విద్ధి ప్రణిపాతేన పరిప్రశ్నేన సేవయా ఎ
ఉపదేక్ష్యంతి తే జ్ఞానం జ్ఞానినస్తత్త్వదర్శినః ఎఎ ”

తాత్పర్యం

“ తత్త్వదర్శనులైన వారికీ, జ్ఞానులకూ, సాష్టాంగ నమస్కారం చేసి, వినయంతో ప్రశ్నించి, శుశ్రూష చేసి, జ్ఞానం పొ0దాలి.

ఆరోగ్య దాయిని భగవద్గీత

గీత శ్లోకం 6 %- 17.

%యుక్తాహారవిహారస్య యుక్తచేష్టస్య కర్మసు
యుక్తస్వప్నవబోధస్య యోగో భవతి దుఃఖః

ఆహారం మరియు వినోదాలలో మితంగా ఉండేవారికి, తన చర్యల సమయంలో తన శ్రమలో మితంగా ఉండేవారికి, నిద్ర మరియు మేల్కొలుపులో మితంగా ఉండేవారికి యోగా నొప్పిని నాశనం చేస్తుంది.

స్థిత ప్రజ్ఞ పై
గీతా శ్లోకం 2 - 57

యః సర్వతానభిస్నేహః తత్తత్ ప్రాప్య శుభాశుభమ్?
నాభినన్దతి న ద్వేష్టి తస్య ప్రజ్ఞా ప్రతిష్ఠితా!

అర్థం

( దేనిమీదా, ఎవరిమీదా ఎక్కువగా మమతానురాగములు లేని వాడు, శుభమును, అశుభమును సమానంగా చూసేవాడు, ఒకరిని అభినందించడం, మరొకరిని ద్వేషించడం చేయనివాడు, అటువంటి వానిలో ప్రజ్ఞ అంటే బుద్ధి చక్కగా ప్రతిష్ఠితమై ఉంటుంది. )

జీవిత సత్యం

ఐహిక విషయాల పట్ల ఆకర్షణ ఫలితం

1. ృ ధ్యాయతే విషయాన్ పు0సః స0గస్తే మావజాయతే ,
స0గాత్స0 జాయతే కామః కామాత్ క్రోధోభి జాయతే !! ‘

2. క్రోధోద్భవతి సమ్మోహః సమ్మోహాత్ స్మృతి విభ్రమః ,
స్మృతి భ్ర0శా ద్బుద్ధి నాశాత్ ప్రణశ్యతి !!

భావ0 :

( ఐహిక విషయాల గూర్చి ఎప్పుడూ ఆలోచిస్తూ వు0టే వాటి పట్ల ఆకర్షణ కలుగుతు0ది . ఆకర్షణ వలన కోరిక పుడుతు0ది .కోరిక వలన కోప0 పుడుతు0ది .కోప0 వలన అవివేక0 ఆవహిస్తు0ది . అవివేక0 వలన మతి భ్రమిస్తు0ది .ఫలిత0గా బుద్ధి నశిస్తు0ది . బద్ధి నశిస్తే సమస్త0 నాశనమైనట్లే )

కర్మ ఫలితాలపై
భగవద్గీత శ్లోకం 2-47

“ కర్మణ్యేవాధికారస్తే మా ఫలేషు కదాచన ఎ
మా కర్మఫలహేతుర్భూః మా తే సంగో?స్త్వకర్మణి ఎఎ ”

తాత్పర్యం

“ నువ్వు కర్మ చేయడానికి మాత్రమేగానీ, ఆ కర్మఫలానికి అధికారివి కాదు బీ ప్రతిఫలాపేక్షతో కర్మలను చేయకు బీ అలాగని కర్మలు చేయడం మానకు.

అవశ్యం అనుభోక్తవ్యం కృతం కర్మ శుభాశుభం“.

అంటే “చేసిన కర్మల ఫలితం అది చెడైనా ,మంచైనా ఖచ్చితంగా అనుభవించవలసిందే.”

ముగి0పు

1. శ్రద్ధావాన్ లభతే జ్ఞానం

(శ్రద్ధ ఉన్న వాడికి మాత్రమే జ్ఞానం లభిస్తు0ది)

2. . ృ యోగః కర్మ సు కౌశల0 ‘

( నీకున్న నైపుణ్యాలతో మంచి పనలు చేయడమే యోగం.)

బోధ కథ

తరచూ చిల్లర దొ0గతనాలు చేస్తూ జైలుకు వస్తున్న ఒక జైలరు ఆ దొ0గ తో ఇలా అన్నాడు.

నీవు జైలుకు రావడం ఇది చివరి సారి కావాలి . నీకు మేము జైలులో నేర్పి0చిన విద్యను ఉపయోగి0చుకొని ఏదైనా ఉద్యోగం చేస్తూ గౌరవంగా బతుకు – అని.

కాని కొద్ది రోజులకే మళ్ళీ జైలుకు వచ్చిన ఆ దొ0గ ను అడిగాడు జైలర్.
ఇప్పుడు ఏమి నేర0 చేసి మళ్ళీ వచ్చావురా అని .

చిల్లర దొ0గతనాలతో ఏమీ గిట్టుబాటు కావడం లేదని జైలులో మీరు నేర్పిన విద్యతో ఎక్కువ డబ్బు సంపాది0చాలనే ఆశతో ఫోర్జరీ నేరం చేసి పట్టుబడి మళ్ళీ వచ్చాను అని దొ0గ సమాధానం .

**డా. శ్రీనివాసరెడ్డి**

## ప్రజల మనిషి ఏగొలపు మల్లన్న కు జోహార్లు







**మావోయిస్టు మల్లయ్య**
**ఆశయాలను కొనసాగిద్దాం.**
**బూటకపు ఎన్కౌంటర్లను**
**ముక్తకంఠంతో ఖండిద్దాం..**
**రాణాపూర్ గ్రామంలో సంస్మరణ సభ లో వక్తలు.**
**తరలివచ్చిన ప్రజలు, ప్రజా సంఘాల నాయకులు**

(జోర్దార్ ప్రతినిధి జబ్బార్ ఖాన్ కమాన్ పూర్ )

ములుగు జిల్లా ఏటూరునాగారం చెల్పక కొలకమ్మ వాగు వద్ద ఆపరేషన్ కగార్ లో భాగంగా బూటకపు ఎన్ కౌంటర్ లో అమరుడైన ఏగొలపు మల్లయ్య ఏ మధు, కమలాకర్ కోటి సంస్మరణ సభ స్వగ్రామం పెద్దపల్లి జిల్లా ఉమ్మడి కమాన్ పూర్ మండలం పాలకుర్తి ప్రస్తుత మండలం రాణాపూర్ లో బుధవారం జరిగింది. ఈ సభ కు అమరుల బంధుమిత్రుల సంఘం నాయకురాలు సత్య అధ్యక్షత వహించారు. ఈ సందర్బంగా పౌరహక్కుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ గడ్డం లక్ష్మణ్, అమరుల బంధుమిత్రుల సంఘం రాష్ట్ర నాయకులు శాంతక్క, భవాని పౌరహక్కుల సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మాధన కుమారస్వామి లు మాట్లాడుతూ వేలాది అటవీ, ఖనిజా సంపదను కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టడానికి ప్రభుత్వాలు ప్రయత్నిస్తున్నాయని అన్నారు.
మంత్రులు, ఎమ్మెల్యే అక్రమ%శీ%గా వేలకోట్లు రూపాయలు కూడబెట్టుకున్నారని వారిని ఏమి చేయని ప్రభుత్వాలు కానీ ప్రజల కోసం పనిచేస్తున్న నిజమైన విప్లవకారులను బూటకపు ఎన్ కౌంటర్ ల పేరుతో చంపుతున్నారని ఆరోపించారు.
మధ్యప్రదేశ్,మహారాష్ట్ర, చట్టిస్ ఘడ్, జార?ండ్ నుండి పశ్చిమ బెంగాల్ వరుకు విస్తరించి ఉన్న దండకారణ్యంలో లక్షల విలువైన బ్యాక్సైట్, మాంగనీస్, కోల్ ఖనిజా సంపదను జిందాల్, ఆధాని, టాటా,వేదాంత కంపెనీ లకు కట్టబెట్టి కోట్ల రూపాయలు దండుకోవడానికి కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రయత్నిస్తుందని అన్నారు.
ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం ఆదివాసీలను హననం చేసే ఆపరేషన్ కగార్ ను నిలిపివేయాలని, దండకారణ్యంలో సైనిక క్యాంపులను ఎత్తివేయాలని, గ్రామ సభ తీర్మాణాల ప్రకారం అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని,అటవీ హక్కు చట్టాలను,రాజ్యాంగంలోని 5,6 షెడ్యూల్ లను అమలుపరుచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు.
అలాగే తెలంగాణ రాష్టంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఏడో హామీ గా ప్రజాస్వామ్య పరిరక్షణ, స్వేచ్ఛ ను కల్పిస్తామని అధికారంలోకి వచ్చిన తర్వాత దామర తోగు, రఘునాథ పాలెం మొదలు ఏటూరునాగారం – చెల్పక ఎన్ కౌంటర్ వరకు 16 మంది విప్లవకారులని పట్టుకొని కాల్చిచంపిందని ఆరోపించారు.
ఏటూరునాగారం లో జరిగిన బూటకపు ఎన్ కౌంటర్ పై హైకోర్ట్ సిట్టింగ్ జడ్జ్ చే న్యాయ విచారణ జరిపించి నిజాలను ప్రజల ముందు ఉంచాలని డిమాండ్ చేశారు.
ఈ కార్యక్రమంలో మల్లన్న సహచరి మీనా, అన్నలు ఏగొలపు రాజన్న, లక్షమయ్య, శ్రీనివాస్, చెల్లెలు స్వరూప, కనుక లక్ష్మి సామాజిక ఉద్యమ నాయకులు ఎరుకల రాజన్నవిరసం ఉమ్మడి జిల్లా కన్వీనర్ బాలసాని రాజయ్యపోరాహక్కుల సంఘం జిల్లా అధ్యక్షులు శ్రీపతి రాజగోపాల్రైతు సంఘం నాయకులు ముడిమడుగుల మల్లన్న జేఏసీ నాయకులుపొన్నం రాయమల్లన్న తెలంగాణ ప్రజా ఫ్రంట్ పెద్దపల్లి జిల్లా కన్వీనర్ గుమ్మడి కొమురయ్య, కో కన్వీనర్ గాండ్ల మల్లేశం గ్రామస్తులు ఎమ్మార్పీఎస్ నాయకులు కొండ్ర శంకర్, మాజీ ఉప సర్పంచ్ బాలగోని కుమార్, మాజీ సర్పంచ్ ఆవిడేపు శ్రీనివాస్,కాదాసి తిరుపతి,పెండ్లి మల్లన్న, భయ్యపు ప్రభాకర్ రెడ్డి, పడాల రమేష్ మోకు దెబ్బ నాయకులు,నంది నరేష్,దుర్నెటి సాయిలు, అమరగోని సతీష్,మేడగొని రాజయ్య ఏగొలపు శివ, వీరగోని రవి వివిధ ప్రజా సంఘాల నాయకులు, అభిమానులు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొని నివాళులు అర్పించారు. అలాగే ప్రజా గాయకులు విప్లవ గీతాలను ఆలపించారు. అలాగే ఈ సంస్మరణ సభకు గోదావరిఖని కన్నాల కమాన్ పూర్ నాగారం తోపాటు ఉమ్మడి కరీంనగర్ హైదరాబాద్ తదితర ప్రాంతాల నుండి మల్లయ్య అభిమానులు భారీ సంఖ్యలో హాజరై ఆయనకు విప్లవ వందనాలు తెలిపారు. మల్లయ్య కుటుంబ సభ్యులు మరియు బంధుమిత్రులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.

## కరీంనగర్ జిల్లాలోని లైబ్రరీ అభివృద్ధికి బడ్జెట్ కేటాయించాలి.

**హైకోర్టు న్యాయవాది మహమ్మద్ ఇమ్రాన్.**

జమ్మికుంట జోర్దార్ ప్రతినిధి.



లైబ్రరీ రాష్ట్ర చైర్మన్ డా.రియాజ్ ని మర్యాద %శ్రీ%పూర్వకంగా కలిసిన ఎన్ ఎస్ యు ఐ కరీంనగర్ జిల్లా ఉపాధ్యక్షులు, హై కోర్టు న్యాయవాది మహమ్మద్ ఇమ్రాన్ మాట్లాడుతూ జిల్లాలో ఉన్న లైబ్రరీ లను పరిశీలించి తగిన బడ్జెట్ ని కరీంనగర్ జిల్లాకు కేటాయించాలని, లైబ్రరీ అభివృద్ధి చెందుతే అక్కడ ఉన్న నిరుద్యోగ యువతకు లాభం చేకూరుతుందని చెప్పడం జరిగింది..దీనికి స్పందించిన లైబ్రరీ రాష్ట్ర చైర్మన్ డా.రియాజ్ స్పందించి త్వరలోనే కరీంనగర్ జిల్లాలో పర్యటిస్తని చెప్పడం జరిగింది. హైదరాబాద్ యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ,హై కోర్టు న్యాయవాది సయ్యద్ ఖమ్రోదిన్ పాల్గొన్నారు.